మహానేత మనసాస్మరామి

- వైఎస్సార్ ప్రజల హృదయాల్లో కలకాలం బతికే ఉంటారు
- రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున
- ఘనంగా దివంగత మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు



కొల్లూరులో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున

కొల్లూరు: ప్రజోపయోగ పథకాలు ప్రవేశపెట్టి, జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. శనివారం కొల్లూరులో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దివంగత మహానేత వైఎస్సార్ నిరంతరం పేదల బతుకులు బాగుచేయాలని తపించేవారన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం పేదలకు ఉపయోగ పడే ఎన్నో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే రాష్ట్రాన్ని ఆదర్శవంతంగా మార్చారని కొనియాడారు. దివంగత సీఎం వైఎస్సార్ ఆదర్శాలను పుణికిపుచ్చుకున్న ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రిని మించిన తనయుడులా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. తొలుత మంత్రి కొల్లూరు పోలీసు స్టేషన్ సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని చిలుమూరు, ఈపూరు, అనంతవరం, క్రాప, దోనేపూడి, పోతార్లంక, ఈపూరులంక, తదితర గ్రామాలలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి స్థానిక నాయకులు నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, సర్పంచులు సనక వెంకట్రావు, గుంటూరు నీలాంబరం, ఎంపీటీసీ సభ్యులు బుల్లా నవరత్నం, అమిరిశెట్టి శ్రీధర్, ఇంటూరి ప్రవీణ్, సుగ్గన అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

నగరం: పేదప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని శనివారం మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచి ఇంకొల్లు రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రసాదం వాసుదేవ, చందోలు దేవదాసు పాల్గొన్నారు.

రాజన్న రాజ్యం స్వర్ణయుగం

బాపట్ల: రాజన్న రాజ్యం రాష్ట్రానికి స్వర్ణయుగమని, ఎన్నటికీ మర్చిపోలేనిదని మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి పేర్కొన్నారు. మహానేత డాక్టరు వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. బాపట్ల నియోజకవర్గ అభివృద్ధికి అప్పట్లో అడిగిందే తడవుగా నిధులు విడుదల చేశారని గుర్తు చేసుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో తాను పని చేయటం గర్వంగా భావిస్తున్నానని, అటువంటి గొప్పనాయకుణ్ణి చూడగలిగానని గాదె వెంకటరెడ్డి గుర్తు చేసుకున్నారు.

నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలి

రేపల్లె రూరల్: విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలని నగరం ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు సురేంద్రనాథ్ అన్నారు. పట్టణంలోని మాంట్‌ఫోర్ట్ హైస్కూలులో శనివారం నిర్వహించిన విద్యార్థుల క్యాబినెట్ లీడర్ల ప్రమాణ స్వీకారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జాన్ పాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు మహానేత వైఎస్సార్



యాజలి సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించిన గాదె మధుసూదనరెడ్డి

కర్లపాలెం: దివంగత ముఖ్యమంత్రి రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇచ్చి రైతు పక్షపాతిగా పేరుగాంచారనివె వైఎస్సార్ సీపీ నాయకుడు గాదె మధుసూదనరెడ్డి తెలిపారు. వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కుమారుడు వైఎస్సార్ సీపీ నాయకుడు గాదె మధుసూదనరెడ్డి పార్టీ నాయకులతో కలసి శనివారం కర్లపాలెం, యాజలి సెంటర్‌లలో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పిట్టలవానిపాలెం: తండ్రి ఆశయాలకనుగుణంగా పరిపాలన కొనసాగిస్తూ పేద, బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి 2024 ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలను ప్రజలు అందిస్తారని వైఎస్సార్ సీపీ నాయకుడు గాదె మధుసూదనరెడ్డి అన్నారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాలలో వైఎస్సార్ సీపీ నాయకులతో ర్యాలీగా వెళ్లి వైఎస్సార్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

పిట్టలవానిపాలెం: మండలంలోని అన్ని గ్రామాలలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా మహానేత విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. భవనంవారిపాలెం, చోడిపాలెం, కోమలి, సంగుపాలెం, అల్లూరు శివారు రెడ్లపాలెం, పిట్టువారిపాలెం, గ్రామాలలో నాయకులు, గ్రామస్తులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెంలో గ్రామ సర్పంచ్ బొలగాని అరుణకుమారి, కప్పలవారిపాలెంలో మండలపరిషత్ ఉపాధ్యక్షుడు దెందుకూరి సీతారామరాజు, అల్లూరు శివారు రెడ్లపాలెంలో పార్టీ యువజన విభాగం మండల కన్వీనర్ వారి వెంకట శివారెడ్డి, భవనంవారిపాలెం గ్రామంలో జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మద్దికర ఝాన్సీలక్ష్మి, చోడిపాలెంలో బాపట్ల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, పిట్టువారిపాలెంలో బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు,గ్రామ సర్పంచ్ యేట్ర అశ్విని,శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు జరిగాయి.

- **కర్లపాలెం:** మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి సంక్షేమ పథకాల సారధిగా నిలిచారని వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు, బాపట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి తెలిపారు. కర్లపాలెం మండలంలోని పలు గ్రామాలలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పందరబోయిన సుబ్బారావు, సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.
- **వేమూరు:** దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా వేమూరు బస్టాండ్ సెంటరులో వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. నాయకులు కోగంటి లవకుమార్, దున్నా మేరీసుబాబు, బొల్లిశెట్టి ప్రభాకరరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.
- **భట్టిప్రోలు:** ప్రతి పేదవాని గుండె చప్పుడులో బతికున్న మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్ జయంతి వేడుకలను భట్టిప్రోలు మండలంలోని ప్రతి గ్రామంలో కనుల పండువగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి, వైస్ ఎంపీపీలు కొతరపు పిచ్చయ్యశాస్త్రి, మల్లోలు ఉషారాణి, ఉప సర్పంచ్ బుర్లె రామప్రసాద్, గద్దె కిషోర్, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు, ఐలవరంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మాచర్ల కోటేశ్వర రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండుగ చేసిన మహానేత



నిజాంపట్నంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మోపిదేవి హరనాథబాబు

నిజాంపట్నం: వ్యవసాయం దండగ కాదు పండుగ అనిచేసి చూపించిన మహానుభావుడు దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎంపీ మోపిదేవి సోదరుడు మోపిదేవి హరనాథబాబు తెలిపారు. నిజాంపట్నంలో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో మోపిదేవి హరనాథబాబు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, మోపిదేవి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అడవులదీవిలో స్థానిక సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు ఆద్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

జంపని(వేమూరు): ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ నాగరాజు తెలిపారు. వేమూరు మండలంలోని జంపని గ్రామంలోని చెరువు వద్ద హెల్మెట్‌లు లేని ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా బండి నడిపితే జరిమానాలు విధిస్తామన్నారు.

13న ఐలవరం ఉప సర్పంచ్ ఎన్నిక

భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక ఈ నెల 13వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు శనివారం తెలిపారు. ఆ గ్రామ ఉప సర్పంచ్ పప్పుల వెంకటేశ్వరరావు పదవికి రాజానామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ రోజు జరిగే సమావేశంలో ఎన్నికల అధికారిగా ఈవోపీఆర్డీ టి.ఉషారాణి వ్యవహరిస్తారని తెలిపారు.